పాల్వంచలో పోలీసుల సైకిల్ ర్యాలీ

సైకిల్ ర్యాలీలో డీఎస్పీ, సీఐ, ఎస్సైలు, సిబ్బంది

పాల్వంచ, అక్టోబర్ 27: పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పాల్వంచ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ఆదివారం సైకిల్ ర్యాలీని డీఎస్పీ సతీశ్‌కుమార్ ప్రారంభించారు. పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి అంబేద్కర్ సెంటర్, దమ్మపేట సెంటర్, కేఎస్‌పీ రోడ్, నటరాజ్ సెంటర్, శాస్త్రీ రోడ్, కూరగాయల మార్కెట్, రాజీవ్‌గాంధీ మార్కెట్, బస్టాండ్ మీదుగా సాగిన ఈ ర్యాలీలో సీఐ వినయ్, ఎస్సైలు సుమన్, రాఘవయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి

మాట్లాడుతున్న షేక్ యాకుబ్‌షావలి

టేకులపల్లి, అక్టోబర్ 27: కోయగూడెం ఉపరితల గనిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ యాకుబ్ షావలి అన్నారు. ఆదివారం మండలంలోని కేవోసీ ప్రాజెక్టు పీవో కార్యాలయ ఆవరణంలో కాంట్రాక్ట్ కార్మికుల మాస్టర్ అడ్డా వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు 2017లో వేతనాలు పెంచారని, ఏడు సంవత్సరాల కాలంలో పెంచలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేయకుండా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కేవోసీ ఏరియా కార్యదర్శి జర్పుల సుందర్, పాయం వెంకన్న, ధ్రువకుమార్, యాకుబ్ పాషా, సైదులు, వేణు, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

మొక్కలు నాటిన దిండిగాల

మొక్కలు నాటుతున్న దిండిగాల రాజేందర్

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 27: వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వానరాలకు ఉపయోగపడే మొక్కలను బీఆర్ఎస్ నాయకుడు దిండిగాల రాజేందర్ నాటారు. ఆదివారం మండలంలోని సుభాశ్‌నగర్ కోరగుట్ట నేచర్ పార్కులో జామ , సపోట, పనస, వివిధ రకాల మొక్కలు నాటారు. దిండిగాల మాట్లాడుతూ పార్కులో వానరాల కోసం ఉపయోగపడే మొక్కలు నాటడం వల్ల ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. సాహితీ విద్యా సంస్థల చైర్మన్ నాగిరెడ్డి, ప్రకృతి ప్రేమికులు దాట్ల వెంకటేశ్వర్లు, బాలాజీ, సత్యనారాయణ, రమేశ్, సంతోశ్, వాకర్లు పాల్గొన్నారు.

లక్ష్మీనగరంలో వైద్యశిబిరం

వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు

దుమ్ముగూడెం, అక్టోబర్ 27: పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో భద్రాచలం కిమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో మండల కేంద్రమైన లక్ష్మీనగరంలో కిడ్స్ క్యాప్టివేషన్ పాఠశాలలో ఆదివారం వైద్యశిబిరం నిర్వహించారు. 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో కిమ్స్ ఆసుపత్రి యాజమాన్యం భీమ్‌రెడ్డి బాబు రెడ్డి, చావా శివరామకృష్ణ, ఆసుపత్రి సిబ్బంది, మార్కెటింగ్ టీం పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KOTHAGUDEM** Branch Rep. by its Branch Manager it is stated that Smt. **RAPOLU PADMA,** W/o. Ilaiah, D/o. Ollepu Pochaiah, **Aged :** 54Years, Occ: House wife, **R/o.** H.No.9-2-83, Teachers Colony, Palvoncha Village and mandal, Bhadradri Kothagudem District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

SHEDULE OF THE PROPERTY

RCC roofed house bearing H.No.9-2-83 with a plinth area of 250 Sq.feet in the house site of an extent of 115 Sq.yards situated at Teachers Colony, Palvoncha Village and Mandal, Bhadradri Kothagudem District, SRO Limits of Kothagudem bounded by: **EAST:** House of Akula Venkaiah, **WEST:** House of D Venkata Ramana, **NORTH:** 15 feet width Road, **SOUTH:** Place of Others.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt:26.10.2024

బూర్గంపహాడ్ ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గం ఎన్నిక

బూర్గంపహాడ్, అక్టోబర్ 27: బూర్గంపహాడ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గాన్ని ఆదివారం సారపాకలోని ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్, వెల్ఫేర్ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గుర్రం రవి, గౌరవ సలహాదారులుగా తాళ్లూరు శ్రీహరిబాబు, గౌరవ అధ్యక్షుడిగా కుందూరు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులుగా మర్రి సాంబారెడ్డి, ఎంవి.రమణారెడ్డి, కోశాధికారిగా తేజావత్ వినోద్‌నాయక్, సహాయ కార్యదర్శిగా మారం తిరుమలరెడ్డి, అర్గనైజింగ్ సెక్రటరీగా కోటా రమేశ్, కార్యవర్గ సభ్యులుగా ఆవుల వెంకటరెడ్డి, వాసు, యుగంధర్, క్రాంతికుమార్ ఎన్నికయ్యారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

PLOT FOR SALE

★గజం: **2,500/-** నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 7569587521.

NT-338783

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KOTHAGUDEM** Branch Rep. by its Branch Manager it is stated that **SYED ELIYAZ,** S/o. Jainullahbuddin, **Aged** : 21Years, Occ: Private Employee, **R/o.** H.No.20-4-84, Hamali Colony, Palvoncha Village and mandal, Bhadradri Kothagudem District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

SHEDULE OF THE PROPERTY

RCC building bearing H.No.20-4-84, with a plinth area of 100 Sq.feet in the house site of an extent of 131.11 Sq.yards or 109.62 Sq.Meters, situated at Hamali Colony, Palvoncha Village and Mandal, Bhadradri Kothagudem District, SRO Limits of Kothagudem bounded by: **EAST:** Municipal Road, **WEST:** Municipal Road, **NORTH:** Municipal Road, **SOUTH:** House of Venkateswarlu.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt:26.10.2024

పడిపోయిన వరిని కడుతున్న కూలీలు

పడిపోయిన వరిపాలం

- దిగుబడి తగ్గుతుందన్న ఆందోళనలో రైతులు
- వరిపాలాల్లో అన్నదాతల ప్రత్యామ్నాయ చర్యలు

నేలవాలుతున్న వరి...

దుమ్ముగూడెం, అక్టోబర్ 27: ఇటీవల ఈదురుగాలుతో కురిసిన వర్షానికి మండల వ్యాప్తంగా సాగుచేస్తున్న వరిపంటలు నేలవాలాయి. ఇప్పుడిప్పుడే పాలు పోసుకుంటున్న వరి దుబ్బులు గాలులకు నేలవాలడంతో సూర్యరశ్మి, గాలి తగలకపోవడంతో తాలు గింజలుగా మారే అవకాశం ఉందని, పంట దిగుబడిపై ప్రభావం చూపుతుందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. మండలంలో సుమారు 2,200 ఎకరాల్లో రైతులు వరిని సాగుచేశారు. ఇందులో పిన్నవరి 5వేల ఎకరాల్లో సాగుచేశారు. ఈ గాలులు, వర్షం కారణంగా వరిపొలాల్లో కంకి దశకు చేరిన వరి నేలకు వాలడంతో కూలీల సహాయంతో పంటను కట్టేందుకు ప్రయత్నాలు చేపట్టారు. ఈ ఏడాది ఖరీఫ్ నుంచే అధిక వర్షాలు కురవడంతో కొంతమేరకు వరిపంటను నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు వరి కంకి పొట్టదశకు చేరుతున్న క్రమంలో ఎండు ఆకులు తెగులు సోకింది. ఏదేమైనా పంటను కాపాడుకునేందుకు కూలీల సహాయంతో నేలవాలిన వరిని రక్షించుకునేందుకు చర్యలు చేపడుతున్నారు.

రైతుకు కష్టాలు తప్పేలా లేవు

ఈ ఏడాది అన్నదాతకు దెబ్బమీద దెబ్బ తగులుతోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్నదాతలు ఆనందంతో ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇప్పటివరకు రైతుభరోసా ఇవ్వలేదు. రుణమాఫీ అరకొరగానే చేశారు. పంట సాగుచేసిన సమయంలో రైతుబంధు అందక అప్పులు తెచ్చి వరిసాగు చేశాను. ఇటీవల గాలితో కూడిన వర్షం పడటంతో వరిపంట నేలవాలింది. మరోపక్క పిన్నవరి పొలాలు కోస్తున్నప్పటికీ నేటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు మండలంలో ఏర్పాటు కాలేదు. కూలీలకు డబ్బులిచ్చి వరి కట్టే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాం.

– కామేశ్వరరావు, రైతు, చిన్నవల్లబల్లి, దుమ్ముగూడెం మండలం

భద్రాద్రి రామయ్యకు నిత్య కల్యాణం

కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

భద్రాచలం, అక్టోబర్ 21: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణపుష్పాలతో అర్చకులు అర్చన జరిపారు. అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య పూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణమూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు.

ప్రశాంతంగా ఫిట్టర్ ట్రైనీ పరీక్ష

కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 27: సింగరేణిలో ఫిట్టర్ (ట్రైనీ) కేటగిరి-1 పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేసేందుకు ఆదివారం సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కాలేజీలో రాత పరీక్ష జరిగింది. 123 ఖాళీలకుగాను 62 మంది హాల్ టికెట్లు అందుకున్నారు. వీరిలో 46 మంది హాజరయ్యారు. ఈ రాత పరీక్షను జీఎం (పర్సనల్) సామ్యూల్ సుధాకర్, జీఎం (విజిలెన్స్) ప్రసాదరావు పరిశీలించారు.

పెద్దమ్మ గుడికి పోటెత్తిన భక్తులు

అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

పాల్వంచ రూరల్, అక్టోబర్ 27: మండలంలోని పెద్దమ్మ గుడికి భక్తులు ఆదివారం పోటెత్తారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. మొక్కులు చెల్లించారు. పిల్లలకు అన్నప్రాసన చేయించారు. తలనీలాలు సమర్పించారు. ఈ నెల 30న ఆలయంలోని యాగశాలలో రుద్రహోమం ఉంటుందని దేవస్థానం అధికారులు తెలిపారు.

దీపావళిని సంతోషంగా జరుపుకోవాలి: సీఐ

సీఐ సత్యనారాయణ

ఇల్లెందు, అక్టోబర్ 27: దీపావళి పండుగను ప్రజలందరూ సంతోషంగా భద్రతా ప్రమాణాలు పాటిస్తూ జరుపుకోవాలని ఇల్లెందు సీఐ బత్తుల సత్యనారాయణ అన్నారు. ఇల్లెందు పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం పటాకుల విక్రయాలకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా ఏర్పాటు చేసినా, విక్రయాలు జరిపిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జనరల్ మజ్దూర్లుగా బదిలీ వర్కర్ల క్రమబద్ధీకరణ

ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్

ఉత్తర్వులు అందజేస్తున్న జీఎం జాన్ ఆనంద్

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 27: సింగరేణి కాలరీస్‌లో పనిచేస్తున్న 2,349 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ అన్నారు. ఆదివారం జీఎం కార్యాలయంలో ఆయన ఇల్లెందు ఏరియాలో పనిచేస్తున్న 9 మంది బదిలీ వర్కర్లకు జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగోన్నతి ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ భూగర్భ గనుల్లో 190 రోజులు, ఉపరితల గనులు విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా యాజమాన్యం గుర్తించి ఉద్యోగోన్నతి కల్పించిందన్నారు. అంకిత భావం,క్రమశిక్షణతో ఉత్తర్వులు అందుకున్న జనరల్ మజ్దూర్లు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రామస్వామి, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, అధికారులు ధనుంజయ్ రెడ్డి, మధుబాబు, కృష్టాఫర్, లచ్చిరాం, యాదగిరి, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సంస్థ మనుగడ కోసం కార్మిక సంఘాలు దృష్టి సారించాలి

మణుగూరు టౌన్, అక్టోబర్ 27: యాజమాన్యం దగ్గర కార్మిక సంఘాలు సత్సంబంధాలు కార్మిక సంక్షేమం, సంస్థ ప్రగతికి మరింత దోహదపడే మార్గంలో ఉండాలి తప్ప వ్యక్తులపై వ్యక్తిగత కక్షలకు పాల్పడే విధంగా ఉండొద్దని ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు నాగెల్లి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాంటి దుశ్చర్యల వల్ల సంస్థ అభ్యున్నతి, కార్మిక ప్రయోజనాలు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. బాధ్యత గల కార్మిక సంఘాలు ఏరియా మనుగడపై దృష్టి సారించి కార్మిక వర్గానికి వెన్నెముకగా నిలవాలన్నారు.

ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడొద్దు

మణుగూరు టౌన్, అక్టోబర్ 27: ఆర్‌అండ్‌బీ అధికారులు ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడవద్దని, దుమ్ము నివారణ చర్యలు చేపట్టాలని, ప్రజా ప్రతినిధులు సమస్యపై దృష్టి సారించాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా మణుగూరు డివిజన్ కార్యదర్శి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మణుగూరులో మాట్లాడారు. మణుగూరు, ఏటూరు నాగారం ప్రధాన రహదారిలో మణుగూరు, తిర్లాపురం మధ్య ఆర్ అండ్‌బీ రోడ్డు బాగా డ్యామేజ్ అయిందని అన్నారు. డ్యామేజ్ అయిన దగ్గర బీటీ తోటి ప్యాచ్‌వర్క్ చేసి మరమ్మతులు చేయాల్సిన ఆర్‌అండ్‌బీ అధికారులు, ఆ పని చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ డ్యామేజీ అయిన దగ్గర యాష్, కంకర పోసి చేతులు దులుపుకుంటుందన్నారు. ఈ ప్రాంతంలో ఆటోలు, మోటార్ సైకిళ్లు ద్వారా ప్రయాణీకులు ప్రయాణించలేని పరిస్థితి ఏర్పడిందని, దుమ్ము లేవకుండా వాటర్ స్ప్రే, ఇతర చర్యలు చేపట్టాలని కోరారు.

హమాలీల కూలి రేట్లు పెంచాలి

హమాలీలకు మద్దతు తెలుపుతున్న నాయకులు

టేకులపల్లి, అక్టోబర్ 27: హమాలీ కూలీల రేట్లు పెంపుదల కోసం వ్యాపారస్తులు, హమాలీలకు ఆదివారం స్థానిక సేవాలాల్ గుడి వద్ద జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. అనంతరం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గం జిల్లా కార్యదర్శి బానోత్ ఊక్లా, సీపీఎం నాయకుడు రేపాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల ప్రకారం కూలీ రేట్లు పెంచాలని 2020, 2022లో 9శాతం పెంచుకున్నామన్నారు. అదే విధంగా ఈ సంవత్సరం కూడా పెంచాలని డిమాండ్ చేశారు. చర్చలు జరుగుతుండగా రేట్లు పెంచేందుకు వ్యాపారస్తులు అంగీకరించకుండా వెళ్లి పోవడం సరికాదన్నారు. 9శాతం పెంచే వరకు సమ్మెలో కొనసాగుతారని, వారికి అన్నీ సంఘల నాయకులు మద్దతు తెలుపుతున్నామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో హమాలీ మూఠా మేస్త్రీలు బోడ మంచా, భూక్యా బాలాజీ, భూక్యా దశ్‌సింగ్, పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, ఎన్డీ నాయకులు భూక్యా హర్జ్య, భూకా నర్సింగ్, నాగేశ్వరరావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రైలు పట్టాలపై యువకుడి మృతదేహం

కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 27: రైలు పట్టాలపై యువకుడి మృతదేహాన్ని ఆదివారం రైల్వే పోలీసులు గుర్తించారు. వారు తెలిపిన వివరాలు.. కొత్తగూడెం (భద్రాచలం రోడ్) రైల్వే స్టేషన్ సమీపంలోని జీఎల్-2 టవర్ కార్ షెడ్ పక్కన రైల్వే ట్రాక్‌పై ఆదివారం తెల్లవారుజామున యువకుడి(30) మృతదేహాన్ని రైల్వే పోలీసులు చూశారు. అతడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని భావిస్తున్నారు. అతడు నల్ల రంగు చొక్కా, గోధుమ రంగు ట్రౌజర్ ధరించాడు. ఎడమ చేతి మీద '4-4-24 ఐ మిస్ యూ అమ్మా' అని రాసి ఉంది. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి పోలీసులు తరలించారు. జీఆర్‌పీ ఎస్సై జె.సురేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ యువకుడి ఆచూకీ తెలిసిన వారు 99890 25481, 87126 58600, 94947 90619 నంబర్లలో సంప్రదించాలని ఎస్సై సురేశ్ కోరారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

అశ్వాపురం, అక్టోబర్ 27: ద్విచక్రవాహనాన్ని మరో ద్విచక్రవాహనం ఢీకొట్టిన ఘటనలో ఒకరు మృతిచెందగా మరొకరు తీవ్రగాయాలైన ఘటన మండలంలోని మల్లెలమడుగు హైస్కూల్ సమీపంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై తిరుపతిరావు తెలిపిన వివరాల ప్రకారం... వెంకటాపురం గ్రామానికి చెందిన సోయం సందీప్(24), కారం సాయికిరణ్ (20)ద్విచక్రవాహనంపై భద్రాచలం నుంచి మొండికుంట వైపు వస్తుండగా నెల్లిపాక గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి వీరి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో సందీప్ అక్కడికక్కడే మృతిచెందగా, సాయికిరణ్‌కు తీవ్రగాయాలు కాగా మరో వాహనంపై ప్రయాణిస్తున్న ముగ్గురికి స్వల్పగాయాలయ్యాయి. ఈ సమాచారం తెలుసుకున్న ఎస్సై తిరుపతిరావు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన క్షతగాత్రుల్లో ఒకరైన సాయికిరణ్‌ను ఎస్సై ద్విచక్రవాహనంపై భద్రాచలం ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారిని ప్రైవేట్ వాహనంలో భద్రాచలం తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

పర్ణశాల, అక్టోబర్ 27: మండలంలోని పర్ణశాల పంచాయతీ ముసలిమడుగు గ్రామానికి చెందిన వాగే సత్యంకు చెందిన గడ్డిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కాలి బూడిదైంది. ఆ కుటుంబం కట్టుబట్టలతో నిరాశ్రయంగా మిగిలింది. దీంతో ఆదివాసీ ఉపాధ్యాయులు స్పందించి రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో అక్క ధర్మరాజు, కారం గోపాలరావు, పాయం వెంకటరత్నం, ఇర్సా రాధాకృష్ణ, మల్లం వెంకటేశ్వర్లు, కొర్సా నర్సింహారావు, పాయం సంపత్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ సర్వీసెస్ సొసైటీ కమిటీ ఎన్నిక

టేకులపల్లి, అక్టోబర్ 27: ఆన్‌లైన్ సర్వీసెస్ సొసైటీ మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా తోటకూరి సందీప్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం టేకులపల్లిలోని సేవాలాల్ గుడిలో కేశ వేణుగోపాలరావు అధ్యక్షన జరిగిన సమావేశంలో కమిటీ ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా కటకోజుల సురేశ్, కార్యదర్శిగా అన్నారపు సుధీర్, జాయింట్ సెక్రటరీగా పాలిత్య జుమ్మిలాల్, కోశాధికారిగా రాయల కిశోర్‌కుమార్, లీగల్ అడ్వైజర్‌గా వెల్దండి రామకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాలోత్ సంతోశ్, ధరావత్ సాయి కృష్ణ, దేవేందర్, బానోత్ వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

6న ఎస్సీ వర్గీకరణ విజయోత్సవసభ

ఇల్లెందు, అక్టోబర్ 27: ఎస్సీ వర్గీకరణ తీర్పు వెలువడిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నవంబర్ 6న కొత్తగూడెంలోని గణేష్ టెంపుల్ ఏరియా ఉర్దూగర్ ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి ఖమ్మం భద్రాద్రికొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విజయోత్సవ సభను నిర్వహిస్తునట్లు టీఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాచపల్లి చంద్రశేఖర్ మాదిగ అన్నారు. ఆదివారం పట్టణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభకు టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు మాదిక పాల్గొన్నటారన్నారు. ఉమ్మడి జిల్లా మాదిగలు, మాదిగ ఉపకులాల నేతలు, మాదిగ మేధావులు, పెద్దలు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

ఇల్లెందును రెవెన్యూ డివిజన్‌గా చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న అబ్దుల్ నబి

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 27: ఇల్లెందును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని సీపీఎం నాయకుడు అబ్దుల్ నబి అన్నారు. ఆదివారం సీపీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇల్లెందును రెవెన్యూ డివిజన్‌గా చేసి కొత్త మండలాల ఏర్పాటుతో పాటు సీతారామ ప్రాజెక్టును పాత పద్ధతిలో కొనసాగించాలన్నారు. నాడు బొగ్గు గనులతో కళకళలాడిన ఇల్లెందు నేడు వెలవెలబోతుందన్నారు. పాలకులు వెంటనే ఇల్లెందును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసి కొత్త మండలాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆలేటి కిరణ్, తాళ్ళూరి కృష్ణ, మన్యం మోహన్‌రావు, రాము, లక్ష్మి, సర్వర్, ఖాదర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాలమహానాడు ఆవిర్భావ వేడుకలు

కేక్ కట్ చేస్తున్న మాలమహానాడు నాయకులు

బూర్గంపహాడ్, అక్టోబర్ 27: తెలంగాణ మాల మహానాడు ఆవిర్భావ వేడుకలను ఆదివారం మండలంలోని కృష్ణసాగర్ గ్రామంలో రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌చార్జి, మండల అధ్యక్షుడు పిల్లి రవివర్మ నిర్వహించారు. తొలుత కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళితుల ఐక్యత, రాజ్యాంగ రక్షణ, మాలల అస్తిత్వమే లక్ష్యంగా బుద్ధుడు, పూలే, అంబేద్కర్ సిద్ధాంతాలను గ్రామగ్రామాన తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఉసిల్ల రాజేశ్, తాటి రవికుమార్, గుర్రం సురేశ్, తాటి సుధాకర్, పోతుల సాంబశివరావు, మేడి బాలకృష్ణ, కాకర్ల పండు, పోగుల వంశీ, సల్వాది యశ్వంత్ పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో 'ప్రజావాణి'

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 27: ఈ నెల 28న సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను లిఖిత పూర్వకంగా ఇవ్వాలన్నారు. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్

భద్రాచలం, అక్టోబర్ 27: భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. గిరిజనులు సమస్యలకు సంబంధించి అంశాలపై లిఖితపూర్వకంగా అందజేయాలని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాల్వంచ, అక్టోబర్ 27: పాల్వంచ ఇందిరాకాలనీ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా కాంట్రాక్టర్స్ కాలనీ, ఇందిరాకాలనీ, జయమ్మ కాలనీ, బాపూజీ నగర్, హమా లీ కాలనీ, సీతానగర్, బీసీఎం రోడ్, వెంకటేశ్వర హిల్స్ కాలనీ ఏరియాల్లో సోమవారం ఉదయం 10.00 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదు. విద్యుత్ శాఖ అధికారులు ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మునగ సాగుపై నేడు సదస్సు

అశ్వారావుపేట, అక్టోబర్ 27: మండలంలోని బచ్చువారిగూడెం, గుమ్మడవల్లి, నారాయణపురం, కోయరంగాపురం, మల్లాయిగూడెం పంచాయతీల్లోని రైతులకు మునగ సాగుపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించనన్నట్లు మండల వ్యవసాయాధికారి శివరాం ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపురం రైతు వేదికలో ఉదయం 10.00 గంటలకు ప్రారంభమయ్యే ఈ సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నే